విసుర్రాతి సమయంలో రతనాల రాయలసీమలోని కన్యామణులు ఈ పాట పాడతారు అని మిత్రుల ద్వారా తెలిసింది. నేను తర్జుమా చేసేటప్పుడు కొన్ని తప్పులు దొర్లి ఉండవచ్చు, క్షమించి సరిదిద్దమని విన్నపము.

శుక్కురారము నాడూ చుక్కపుట్టింది
సుక్కురుతము పెనుగొండ ఓ చిన్ని కృష్ణా
ఒచ్చేము పొయ్యేము నీకు మొక్కేము
మొక్కిన్ని మొక్కులూ మాకు నిజమైతే
గుడిగెట్టి గుండిమింద సిగినమెత్తింతూ
అచ్చమావుల నెయ్యి అలకింతు గుళ్ళూ
ఏదు మావుల నెయ్యి ఏకజగన్ జోతి
గుడిసుట్టు బంగారితీగ సుట్టింతూ
గుళ్ళేకి బంగారి పరక చేయింతూ
అందరీ గుళ్ళకీ ఎర్రమంటీ పూతో
క్రిష్ణయ్య నీ గుడికి గంధమ్ము పూతో
అందరీ గుళ్ళోకీ వేపాకు దెళ్ళూ
క్రిష్ణయ్య నీ గుడికి దవణము దెళ్ళూ
పందుము పచ్చిపెసలూ పానకము పన్యారము

Keywords: rAyalaseema jAnapada pATalu, rAyalasIma visurrAti pATalu, rAyalaseema jAnapada sAhityam



PDF created with pdfFactory trial version www.pdffactory.com